# నోరు, గొంతు క్యాన్సర్: ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి

**Mouth and throat cancer: warning signs, and a 2-minute mouth self-check**

| తెలుగు | ENGLISH |
|---|---|
| **ఈ లక్షణాలు రెండు వారాలకు మించి ఉంటే వైద్యులను కలవండి** | **See a doctor if any of these lasts more than 2 weeks** |
| నోట్లో మానని పుండు, తెల్లటి లేదా ఎర్రటి మచ్చ | A mouth ulcer that does not heal, or a white or red patch |
| నోటిలో, పెదవిపై లేదా మెడలో గడ్డ — నొప్పి లేకపోయినా సరే | A lump in the mouth, on the lip or in the neck, even if it is painless |
| మూడు వారాలకు మించి గొంతు బొంగురు | A hoarse voice for more than 3 weeks |
| మింగడంలో నొప్పి లేదా ఇబ్బంది; చెవి బాగానే ఉన్నా చెవి నొప్పి | Pain or difficulty swallowing, or earache with a normal ear |
| కారణం లేకుండా పళ్లు కదలడం, కట్టుడు పళ్లు సరిగా పట్టకపోవడం | Loose teeth, or dentures that no longer fit, without a reason |
| నోరు పూర్తిగా తెరవలేకపోవడం, పెదవి లేదా గడ్డం తిమ్మిరి | Not being able to open the mouth fully, or a numb lip or chin |
| ఉమ్మిలో రక్తం | Blood in the saliva |

## రెండు నిమిషాల నోటి పరీక్ష — నెలకు ఒకసారి, అద్దం ముందు

## The 2-minute mouth self-check — once a month, in front of a mirror

1



పెదవులు: పై, కింది పెదవిని
బయటికి మడిచి లోపల చూడండి

Lips: fold each lip out
and look inside

2



బుగ్గలు, చిగుళ్లు: వేలితో బుగ్గను
పక్కకు లాగి రెండు వైపులా చూడండి

Cheeks and gums: pull each
cheek aside and look

3



నాలుకను బయటికి చాపి
పైన, రెండు పక్కలా చూడండి

Stick the tongue out; look
at the top and both sides

4



నాలుక కొనను అంగిలికి తాకించి
నాలుక కింద, నోటి అడుగు చూడండి

Touch the roof with the tongue tip;
look under the tongue

5



తల కొద్దిగా వెనక్కి వంచి
నోరు తెరిచి అంగిలి చూడండి

Tilt the head back, open wide
and look at the roof of the mouth

6



మెడ రెండు వైపులా తడిమి చూడండి;
ముందు పళ్ల మధ్య మూడు వేళ్లు పడాలి

Feel both sides of the neck;
three fingers should fit

| ## ఎవరికి ఎక్కువ ప్రమాదం? | **Who is at higher risk?** |
|---|---|
| గుట్కా, ఖైనీ, జర్దా, పొగాకుతో కిళ్లీ నమిలేవారు | People who chew gutka, khaini, zarda or betel quid with tobacco |
| పొగాకు లేకపోయినా వక్క, పాన్ మసాలా నమిలేవారు | People who chew areca nut or pan masala, even without tobacco |
| సిగరెట్, బీడీ తాగేవారు | People who smoke cigarettes or bidis |
| మద్యం తాగేవారు — పొగాకుతో కలిస్తే ప్రమాదం ఇంకా ఎక్కువ | People who drink alcohol — the risk is much higher together with tobacco |
| నోట్లో తెల్ల మచ్చలు ఉన్నవారు, నోరు బిగుసుకుపోతున్నవారు | People with white patches in the mouth, or a mouth that is getting stiff |

| ## గుర్తుంచుకోండి | **Remember** |
|---|---|
| నొప్పి లేని పుండు కూడా క్యాన్సర్ కావచ్చు; పూత మందులతో కాలం గడపకండి. | A painless ulcer can also be cancer; do not lose time with ointments. |
| ముక్క పరీక్ష వల్ల క్యాన్సర్ వ్యాపించదు. | A biopsy does not spread cancer. |
| పొగాకు, వక్క మానేస్తే ఏ వయసులోనైనా ప్రమాదం తగ్గుతుంది. | Stopping tobacco and areca nut lowers the risk at any age. |
| తొలి దశలో గుర్తిస్తే చాలామందికి పూర్తిగా నయమవుతుంది. | Found early, most people are cured. |

**ఉచిత ఫోన్ సహాయం: జాతీయ పొగాకు విరమణ సహాయ కేంద్రం** **Free help: National Tobacco Quitline**

**1800-11-2356**

**సారాంశం:** నోట్లో మానని పుండు, తెల్లటి లేదా ఎర్రటి మచ్చ, గడ్డ, మూడు వారాలకు మించిన గొంతు బొంగురు, మింగడంలో ఇబ్బంది ఉంటే వైద్యులను కలవండి. నెలకు ఒకసారి అద్దం ముందు నోటిని పరీక్షించుకోండి. పొగాకు, వక్క, మద్యం మానేయండి.

**In short:** See a doctor for a mouth ulcer that does not heal, a white or red patch, a lump, hoarseness for more than 3 weeks or trouble swallowing. Check your mouth in a mirror once a month. Stop tobacco, areca nut and alcohol.

**డాక్టర్ హరిత చిరమన** · Dr. Haritha Chiramana, MD, DM
C.R. Reddy Cancer Center, C.R. Reddy Superspeciality Hospital, Leela Mahal Road, Nellore · 0861 232 5344 · WhatsApp +91 79896 42272

ఈ కరపత్రం సాధారణ అవగాహన కోసం మాత్రమే; మీ వైద్యుల సలహాకు బదులు కాదు.
For general awareness only; it does not replace your doctor's advice.

drharitha.co.in/handouts/mouth-and-throat-cancer-warning-signs-telugu